## బ్రెయిన్ డెడ్.. అవయవాలు దానం



మన్సూరాబాద్/ఖైరతాబాద్, డిసెంబర్ 13: బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి తాను మరణిస్తూ మరి కొందరికి ప్రాణం పోశాడు. వరంగల్ జిల్లాకు చెందిన కొమ్ము సత్యనారాయణ (40) కూలీ. ఈ నెల 11న ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా కిందపడి.. అపస్మారక స్థితి లోకి వెళ్లాడు. ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో చికిత్స పొందినప్పటికీ సత్యనారాయణ కోలుకోలేదు. మంగళవారం రాత్రి 11:38 గంటల సమయంలో సత్యనారాయణకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న జీవన్‌ధాన సంస్థ ప్రతినిధులు.. సత్యనారాయణ భార్య కొమ్ము భాగ్యలక్ష్మి, తండ్రి కొమ్ము వెంకయ్యను కలిశారు. అవయవదానంపై వారికి అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్ అయిన సత్యనారాయణ అవయవాలను దానం చేసి, మరి కొందరికి జీవితాలను ప్రసాదించవచ్చునని జీవన్‌ధాన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. అవయవదానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సత్యనారాయణకు చెందిన రెండు కిడ్నీలు, లివర్, రెండు కార్నియాలను దానం చేశారు.

## పాయింట్స్ రెడీమ్ చేసుకోమంటూ..

సిటీబ్యూరో: ''మీరు రూ. 9,850 విలువైన పాయింట్స్ రెడీమ్ చేసుకోవాలని, ఈ రోజు గడువు ముగుస్తుందంటూ'' మెసేజ్ పంపించిన సైబర్‌నేరగాళ్లు బాధితుడి నుంచి రూ. 10.3 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హబ్సిగూడకు చెందిన ఒక వ్యాపారి సెల్‌ఫోన్‌కు ఎక్స్- ఎస్‌బీఐ ఆర్‌టీజీ అనే పేరుతో రూ. 9,850 విలువైన పాయింట్స్‌కు ఈ రోజు గడువు ముగుస్తుందని, వాటిని రెడీమ్ చేసుకోవడానికి ఈ కింది లింక్‌ను క్లిక్ చేయండి.. అంటూ ఓ మెసేజ్ వచ్చింది. అది నమ్మిన బాధితుడు లింక్ క్లిక్ చేశాడు. బ్యాంకు వివరాలు పొందుపరిచాడు. ఓటీపీ రావడంతో దానిని కూడా పూరించాడు. బాధితుడి నుంచి నేరగాళ్లు రెండు బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి, దఫ దఫాలుగా రూ.10.32 లక్షలు కాజేశారు.

### ఖాతా ఖాళీ..

బంజారాహిల్స్,డిసెంబర్ 13: ఓఎల్‌ఎక్స్‌లో సోఫా విక్రయించేందుకు ఆన్‌లైన్‌లో ప్రకటన ఇవ్వగా.. సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించి డబ్బులు కాజేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని మౌంట్ బంజారాలో నివాసముంటున్న షీతల్ పవార్ తన ఇంట్లోని పాత సోఫాను విక్రయించేందుకు ఇటీవల ఓఎల్‌ఎక్స్‌లో ప్రకటన పెట్టారు. దీంతో ఓ వ్యక్తి ఫోన్ చేసి తాను సోఫాను కొంటానని నమ్మ బలికాడు. క్యూ ఆర్ కోడ్ పంపించి.. కోడ్‌ను స్కాన్ చేస్తే రూ.45 వేలు పంపిస్తానని చెప్పాడు. దీంతో క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయగానే.. షీతల్ ఖాతాలో నుంచి రూ.20వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. కాల్ చేసి నిలదీయగా.. పొరపాటున డబ్బులు వచ్చాయని, మరో క్యూఆర్ కోడ్ పంపిస్తున్నానని, స్కాన్ చేస్తే డబ్బులు వెనక్కి పంపిస్తానని సైబర్ నేరగాళ్లు నమ్మించి మరోసారి స్కాన్ చేయించారు. ఈ విధంగా రెండు మూడు సార్లు కోడ్ స్కాన్ చేయడంతో షీతల్ ఖాతా నుంచి మొత్తం రూ.90 వేలు పోయాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## భూ ఆక్రమణతో నాకు సంబంధం లేదు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, డిసెంబరు 13: గిరిజనుల భూ ఆక్రమణకు నాకెలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతపల్లి మండలం కేశవరం గ్రామ సర్వే నంబర్ 33, 34, 35లోని 47 ఎకరాల 18 గుంటల గిరిజనుల భూమి ఆక్రమణపై కేసు నమోదు చేయడంపై ఆయన మాట్లాడారు. ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్‌లో కానీ, పహణీలో కానీ తన పేరు ఎక్కడా లేదన్నారు. అలాంటప్పుడు తన పేరుపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఆ డాక్యుమెంట్‌లో పేరు ఉన్న వారిపై కేసు నమోదు చేస్తే సమాధానం ఇస్తారన్నారు. ఈ విషయమై ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడినట్టు తెలిపారు. ఏసీపీకి కూడా ఫిర్యాదు చేశానన్నారు. కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం కూడా చేస్తానన్నారు.

### మాజీ మంత్రిపై కేసు..

గిరిజనుల భూమిని అక్రమంగా కబ్జా చేశారని మాజీ మంత్రి మల్లారెడ్డి సహా మరో 9 మంది అనుచరులపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. చీటింగ్ కేసు 420తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మూడుచింతపల్లి మండలంలోని కేశవరం గ్రామ సర్వే నంబర్లు 33, 34, 35లోని 47 ఎకరాల 18 గుంటల భూమి గిరిజనులకు వారసత్వంగా వచ్చింది. మల్లారెడ్డి ఆ భూమిని కాజేయాలని తన అనుచరులతో కలిసి కుట్ర చేయించారని ఆరోపిస్తూ గిరిజనులు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మల్లారెడ్డితో పాటు అతడి అనుచరులు శ్రీనివాస్ రెడ్డి, గోనె హరిమోహన్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, శివుడు, స్నేహ రాంరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, నేహారెడ్డి తదితరులపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు బుధవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేశారు.



బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీజీపీ రవిగుప్తాను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు



సందీప్ శాండిల్య నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

# మీ భద్రత.. మా బాధ్యత

## బాధ్యతలు స్వీకరించిన ట్రై కమిషనర్లు

**హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల కొత్త పోలీసు బాసులుగా బుధవారం కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌బాబు, అవినాష్ మహంతి బాధ్యతలు స్వీకరించారు. వీరికి మూడు కమిషనరేట్ల అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రజల భద్రతే మా బాధ్యత.. అంటూ ముగ్గురు సీపీలు భరోసా ఇచ్చారు.**

సిటీబ్యూరో, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కమిషనర్‌గా సుధీర్‌బాబు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. పలువురు అధికారులు, కార్యాలయం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి కమిషనర్ కార్యాలయంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు బుధవారం డీసీపీలు, ఏసీపీలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా, నేర నియంత్రణలో సీసీ టీవీ కెమెరాల వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తూ.. ప్రతి కేసులో నేరాన్ని నిరూపించేందుకు కృషి చేస్తామన్నారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ తదితర విభాగాలను సమన్వయం చేస్తూ అందరి సహకారంతో పనిచేస్తామన్నారు. మహిళల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూ సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, రౌడీ షీటర్స్‌పై ఎప్పటికప్పుడు నిఘా పెడుతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైతే రిటైర్డ్ పోలీసు అధికారుల సలహాలు కూడా తీసుకుంటామన్నారు. గతంలో రాచకొండ అదనపు కమిషనర్‌గా పనిచేసిన అనుభవంతో అన్ని ప్రాంతాలపై సంపూర్ణ అవగాహన ఉన్నదని, మూడు కమిషనరేట్ల పోలీసులమంతా సమన్వయంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రజలకు మీ భద్రత.. మా బాధ్యత.. అంటూ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి, మహేశ్వరం, ఎల్బీనగర్, ఉమెన్ సెఫ్టీ, రోడ్డుసేఫ్టీ, క్రైమ్స్ డీసీపీ, అడ్మిన్ డీసీపీలు ధరావత్ జానకీ, శ్రీనివాస్, సాయిశ్రీ, ఉషా విశ్వనాథ్, శ్రీబాల, అరవింద్, ఇందిరా తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేస్తాం..

### సైబరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన అవినాష్ మహంతి



సిటీబ్యూరో, డిసెంబరు 13 (నమస్తే తెలంగాణ): చట్టం అందరికీ సమానం.. అందరికీ ఒకే రకమైన నియమ నిబంధనలు అమలయ్యేలా చూస్తాం.. ప్రజలకు పూర్తి భద్రతతో కూడిన సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తాం.. అని సైబరాబాద్ నూతన సీపీ అవినాష్ మహంతి అన్నారు. బుధవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మహంతి మీడియాతో మాట్లాడుతూ.. సైబరాబాద్ పరిధిలో పలు రాష్ట్రాల ప్రజలతో పాటు విదేశీయులు కూడా నివసిస్తారని, రాకపోకలు సాగిస్తారని తెలిపారు. ఇక్కడ ప్రముఖ ఐటీ కంపెనీలతో పాటు ఇతర పారిశ్రామిక సంస్థలు కూడా ఉన్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు పూర్తి భద్రతతో కూడిన సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. పోలీసు వ్యవస్థలో ఉన్న సాంకేతిక, మానవ వనరులన్నింటినీ ఉపయోగించుకుని, ప్రజలకు అవసరమైన సేవలందిస్తామన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా వాటి నివారణతో పాటు కేసులను ఛేదించడంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలతో స్నేహంగా మెలుగుతూనే నేరగాళ్ల పాలిట కఠినంగా వ్యవహరిస్తామని మహంతి తెలిపారు. అంతకు ముందు సైబరాబాద్ పాత సీపీ స్టీఫెన్ రవీంద్ర తన బాధ్యతలను అవినాష్ మహంతికి అప్పగించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ మాట్లాడుతూ.. ప్రజలు, తోటి అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో విజయవంతంగా విధులు నిర్వహించగలిగానన్నారు.

**PUBLIC NOTICE**

The general public at large are hereby informed that my client is intending to purchase the property i.e. land admeasuring Acres3- 28Guntas, in Survey nos. 49/A, situated at **Gopularam Village, Maharajpet Gram Panchayat and Shankarpally Mandal, Ranga Reddy District** with following boundaries: North by: Land in Sy.No.49(Part)South By: Land in Sy.No.50 East by: Road and West By: Land in Sy.No.48, from **M/s. Subhathi Ventures LLP,** a Limited Liability Partnership having its registered office at Plot No. 548/A/19, Road No. 32, Jubilee Hills, Hyderabad- 500033, Represented by its Designated Partner: **Mrs. Prashanthi W/o. Madhava Varma.** If any person(s) having any right, title or objection in the said property, shall approach the under signed with all original documents within 15 days, failing which the said transaction will be completed and no claim or objection of any kind thereafter will be entertained in any manner.

**Ch V S Prasannanjaneyulu**, Advocate,
D.No.2-2-1137/3/C,Ist Floor,
New Nallakunta, Hyderabad.
**Cell. 9948865068,**
e-mail :prasanna.chamarti@gmail.com

**కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్.**

**NIT నెం. టెండరు ప్రకటన నెం. 19/CE/QQSUDA/2023-24 (2వ పిలుపు), తేది: 12-12-2023. పని పేరు:** 1) పురానాపూల్, హైదరాబాద్ వద్ద పురానాపూల్ పోలీస్ అవుట్‌పోస్ట్-I నవీకరణ & పునరుద్ధరణ. **మొత్తం (రూ.లక్షలలో): రూ. 40.00, పని పేరు:** 2) పురానాపూల్, హైదరాబాద్ వద్ద పురానాపూల్ పోలీస్ అవుట్‌పోస్ట్-II కన్జర్వేషన్, పునరుద్ధరణ మరియు రీఫర్బిష్‌మెంట్. **మొత్తం (రూ.లక్షలలో): రూ. 30.00, పని పేరు:** 3) ధూల్‌పేట్ స్టేడియం మోహన్‌దాస్ మఠ్ వద్ద, QQS మినీ స్టేడియంలో స్టేడియం (ఇండోర్) యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రస్తుతమున్న ఇంటర్నల్ రూమ్‌లు, కారిడార్లు, టాయిలెట్ బ్లాక్‌లు, మెట్లు మరియు శ్లాబ్, సీటింగ్ గ్యాలరీ మరియు వాక్ వే పునరుద్ధరించుట. **మొత్తం (రూ. లక్షలలో): రూ. 52.00. మొత్తం: 122.00. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** 1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం: 15-12-2023న మ|| 03.00 గం., 2) డౌన్‌లోడ్ ముగింపు: 22-12-2023న సా|| 04.00 గం. 3) బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 22-12-2023న సా|| 04.30 గం. 4)బిడ్ తెరచుట: 12-12-2023న సా|| 04.45 గం. **అధికారి పేరు, చిరునామా, సెల్ నెం.:** శ్రీ G.గురువీర, చీఫ్ ఇంజినీర్, QQSUDA, దారుల్‌షిఫా, హైదరాబాద్, 9989488572. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ **https://eprocurement.telangana.gov.in**లో చూడవచ్చును.

**DIPR RO.No. 8634-PP/CL/ADVT/1/2023-24, Dt: 13-12-2023** సం/- **చీఫ్ ఇంజినీర్, QQSUDA.**